www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 29 ఆగస్టు 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

'నీట్'లో ర్యాంకు సాధించిన విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 416వ ర్యాంకు సాధించిన మలికిపల్లికి చెందిన కొడవలి సాయికుమార్ ను మామిడికుదురులో బుధవారం ఘనం గా సత్కరించారు. వైసిపి జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య కుమార్ తో పాటు స్థానికులు సాయికుమార్‌కు పుష్ప గుచ్ఛము అందించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ కూనపరెడ్డి రాంబాబు, అడబాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకు సాధించిన విద్యార్థిని సత్కరిస్తున్న ఆదిత్య

నామినేటెడ్ పదవుల కోసం పైరవీలు

- క్యూ కడుతున్న కూటమి నేతలు
- వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల కోసం
- చేతులు తడిపేందుకు సిద్ధమవుతున్న దళారీలు

ప్రజాశక్తి - మామిడికుదురు

కూటమి విజయం సాధించడంతో నామినేటెడ్ పదవుల కోసం పాకులాట మొదలైంది. నియోజకవర్గంలో శాసనసభ్యుని తర్వాత అధిక ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల, డైరెక్టర్ల పదవుల కోసం సీనియర్లతో పాటు మధ్యలో వచ్చిన వారు, కూటమి(జనసేన) విజయం తర్వాత వచ్చిన వారు పైరవీలు చేస్తున్నారు. పదవుల కోసం సైతం ముడుపులు చెల్లించేందుకు రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ.. అధినాయకులను ప్రసన్నం చేసుకుని సిద్ధమవుతున్నారని తెలియవచ్చింది.

ఎవరికోసం కొబ్బరి కొనుగోలు కేంద్రాలు

పార్టీ శ్రేణులలో కానరాని ఉత్సాహం

పి.గన్నవరం నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ తర్వాత గుర్తింపు పొందిన పదవి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మరియు రాష్ట్రస్థాయి కార్పొరేటర్ ఛైర్మన్ పదవులు కీలకమవుతున్నాయి. నియోజకవర్గంలో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలు కీలకమైనవి. ఈ కమిటీలకు ఆదాయంతో పాటు అరటి, కొబ్బరి కొనుగోలు కేంద్రాలతో వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. ఒకప్పుడు కమిటీల పాలక వర్గాలు సేవాభావంతో పనిచేసేవి. ప్రస్తుత రాజకీయ ఆశావాహులు పదవులకు అలంకారం ప్రాయంగా మారాయి. మార్కెట్ కమిటీ ఛైర్మన్, డైరెక్టర్ పోస్ట్ కు అంత గుర్తింపు అన్నట్లు మారిపోయింది. దీంతో ఆయా మార్కెట్ కమిటీల ఛైర్మన్ పదవులకు పోటీ పెరిగిపోయింది. టిడిపి, జనసేన పార్టీల్లో ఆవిర్భావం నుంచి కష్టపడిన నాయకులు పదవుల కోసం క్యూ కడుతుండడమే కాకుండా మధ్యలో పార్టీలో చేరినవారు, పార్టీ విజయం తర్వాత చేరిన ఆర్థిక సంపన్నులు సిఎం చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేష్, మంత్రులు, రాష్ట్ర అధ్యక్షులు వద్ద పదవుల కోసం సిఫార్సులు చేస్తున్నారు.

నామినేటెడ్ పదవులు సీనియర్లకా..!

లేక మధ్యంతర నాయకులకా..!

సార్వత్రిక ఎన్నికల ముందు జనసేన, టిడిపి పార్టీ శ్రేణుల్లో ఉన్న ఉత్సాహం విజయం సాధించి రెండు నెలలు కాకుండానే క్యాడర్‌లో నిరుత్సాహం కనబడుతోంది. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కేడర్‌కు తెలియ పరచకుండా కార్యక్రమాలు జరుగుతున్న తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాయకుల లోపమా..! చర్చనీయాంశం మారింది. జనసేన పార్టీకి గత పది ఏళ్ల నుంచి ఇన్‌ఛార్జి లేకపోయినా స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్‌పిటిసి లను కష్టపడి గెలిపించుకున్న బలమైన కేడర్ ఉంది. పార్టీ విజయం సాధించిన తర్వాత అటువంటి బలమైన కేడర్ ను పట్టించుకోకుండా కొత్త చేతులు తడిపే నాయకత్వం వైపుకి నామినేటెడ్ పదవులు వశం అవుతున్నాయా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కూటమి శ్రేణులలో సమైక్యత లోపించి ఇలా కొనసాగితే డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు కనుగుణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పరిస్థితి ఏమిటని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం పార్టీల ఆవిర్భావం నుంచి కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులని ఊరిస్తున్న.. నగరం, అంబాజీపేట మార్కెట్ యార్డ్ల కార్యవర్గ నియామకాలు ఎలా ఉంటుందోనని, ఈ నియామకాల్లో సీనియర్లకు, సేవా కార్యక్రమాలు చేసిన వారికి అవకాశాలు కల్పిస్తారా.. లేక మధ్యలో కాసులు కురిపించే వారిని పక్కన పెట్టుకుంటారా..? అని కూటమి శ్రేణులు చర్చించుకుంటున్నారు.

అంబాజీపేట మార్కెట్ యార్డులో ఇటీవల ఏర్పాటు చేసిన కొబ్బరి కొనుగోలు కేంద్రాలు స్థానిక రైతులకు, కార్మికులకు ఏవిధమైన ప్రయోజనం లేకపోగా పక్క రాష్ట్రాల నుంచి రైతుల పేరుతో దళారీలు కొబ్బరి కొనుగోలు చేసి ప్యాకింగ్ మార్చి లావాదేవీలు నడుపుతూ లబ్ధి పొందుతున్నారు. ఈ లావాదేవీల స్వప్రయోజనం కోసం ఛైర్మన్ గిరికి కాసులు కురిపించే కొత్త ముఖాల వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఇటీవల మార్కెట్ యార్డులో జరిగిన రైతుల సమావేశంలో పలువురు నాయకులు బహిరంగంగానే రైతుల పక్షాన మాట్లాడుతూ కొబ్బరి ఎవరూ తయారు చేయడం లేదని, నాఫెడ్ ద్వారా రైతులకు ఉపయోగం కనిపించడం లేదని, బోడకాయ కొనుగోలు చేయడం కేంద్రం నుంచి అనుమతులు ఉన్నాయని వీటిని 60 శాతం అమలు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించి ప్రయోజనం ఉంటుందన్నారు.అలాగే కొవిడ్ కోకో నట్ ప్రాడక్ట్ నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి వారి ద్వారా కొనుగోలు చేస్తే మరింత ప్రయోజనం కనిపిస్తాయి. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ ఆశయాల కోసం రైతుల పక్షాన నిలబడిన వారికి ప్రయోజనం చేకూర్చి అండగా నిలబడే సీనియర్లను, సేవా కార్యక్రమాలు చేసి రైతులకు అండగా ఉండే వారిని ఎన్నిక చేసి మార్కెట్ కమిటీ పాలకవర్గాలు ఏర్పాటు చేయాలని జనసేన, టిడిపి సీనియర్లు విన్నవిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎవి.నాగేశ్వరావు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దానికి సంబంధించిన విధానాలు రూపొందించాలని రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు ఎవి.నాగేశ్వర్‌రావు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సిఐటియు కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగేశ్వర్‌రావు హాజరయ్యి మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాల పరిశ్రమలు పైన తనిఖీ వ్యవస్థ కొరవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయన్నారు. ప్రతిరోజు ఒక ప్రమాదం జరిగి కార్మికుల ప్రాణాలు గాల్లోలో కలిసిపోతు న్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమంలో కూడా వెంటనే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు జరిగినప్పుడు ఆ ప్రమాదానికి బాధ్యులైన యజమానులపై కేసులు నమోదు చేయడం కాకుండా అరెస్ట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. చిరు ఉద్యోగులందరికీ కూడా వాళ్లకు ఎటువంటి వత్తిడి తీసుకుని రావద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోశాధికారి కృష్ణవేణి, ఉపాధ్యక్షులు బండి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నిందితులను శిక్షించాలని సిఐటియు డిమాండ్

కోల్‌కతా ఘటనపై సిఐటియు నిరసన

ప్రజాశక్తి-కాట్రేనికోన

కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గేట్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అత్యాచార నిందితులకు కఠిన కారాగార శిక్ష విధించాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు అరికట్టేందుకు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు మండల నాయకులు వి. రాంబాబు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం నిందితులను రక్షించేందుకు ప్రయత్నించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చెందారు. కార్యక్రమంలో వి.మోహనరావు, దుర్గమహేశ్వరి, ఎం.వెంకటలక్ష్మి, బి .పార్వతి, జి.దుర్గ, అనంత, నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో గేట సెంటర్లో కార్మికుల నిరసన

జ్వరాలపై సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రవ్యాప్తంగా వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు వారీగా సాధారణంగా నమోదవుతున్న వ్యాధుల వివరాలను సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో రోజుకు ఎన్ని జ్వరాల కేసులు నమోదు అవుతున్నాయి తదితర అంశాలపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి మెడికల్ క్యాంపులను నిర్వహించాలన్నారు. జిల్లా లోని ప్రైవేటు ఆసుపత్రులకు ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్ లను ట్యాగ్ చేసి జ్వర పీడితులు, సీజనల్ వ్యాధుల బారిన పడిన వారి వివరాలను రోజువారీగా సేకరించాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండల విద్యా శాఖలో పని చేస్తున్న ఎంఇఒ-2 లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సంఘం డిఇఒకు విన్నవించింది. స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు బుధవారం జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న ఎంఇఒ-2ల సంఘం ఐ డిఇఒ కమల కుమారి ని కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఇఒలు బి.రమణ శ్రీ. పెచ్చెటి శ్రీనివాస్, ఎస్. ఏడుకొండలు, ఎస్.దుర్గా దేవి, కె.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి-రాజోలు

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే క్రీడా ప్రతిభా అవార్డు 2024కు, రాజోలు మండలం పొన్నమండ రామకృష్ణ జెడ్‌పి ఉన్నత పాఠశాల కు ఐదవ స్థానంలో ఎంపికైనట్లు బుధవారం ప్రధానోపాధ్యాయిని ఆరుమిల్లి రోహిణి తెలియజేశారు. ఆగస్టు 29న క్రీడా దినోత్సవ సందర్భంగా ఈ అవార్డును అందుకుంటామన్నారు. ఈ అవార్డు వరుసగా రెండోసారి పాఠశాలకు వచ్చింద న్నారు. విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో ప్రతిభను కనబరిచారని వ్యాయామ ఉపాధ్యాయుడు పి.రామకృష్ణ తెలియజేశారు.

వీర్రాజు చిత్రపటం వద్ద సంజీవ్ తదితరుల నివాళి

యుటిఎఫ్ నేత శ్రీనివాసరావుకు పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల యుటిఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు తండ్రి అద్దరి వీర్రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా అద్దరి శ్రీనివాస్‌ను ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు తనయుడు నియోజకవర్గం టిడిపి యువ నేత బండారు సంజీవ్ పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే వీర్రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు ఒంటిపల్లి సతీష్ కుమార్, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు, టిడిపి నేత మానేపల్లి శ్రీను పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

ముమ్మిడివరం : వర్షాలు, వరదల వల్ల గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిఉదయ భాస్కర వర్మ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. గ్రామాల్లో శానిటేషన్ చేపట్టాలని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్టూ'నిజం'



మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం మండలం ఉడిమూడిలో మే నెలలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో అయిదుగురు మృతి చెందారు. వారికి పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి చెక్కులు అందజేశారు. వివరాలుఇ ఇవి.. ఉడిమూడి ప్రమాద ఘటనలో పి.గన్నచిలకలపూడి మణిబాబు, సురేష్, ఈరి కట్టయ్య, నూకపెయ్యి శివ, వాసంశెట్టి సూర్యనారాయణ మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చెక్కు లను పి.గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు బుధవారం ఎంఎల్‌ఎ గిడ్డి సత్య నారాయణ అందజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్‌డిఒ సత్యనారాయణ, సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్నకుమార్, టిడిపి కన్వీనర్ నామన రాంబాబు, టిటిడి మాజీ సభ్యులు డొక్కా నాథ్‌బాబు, మద్దాల సుబ్బారావు, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, మొల్లేటి శ్రీనివాస్, చొల్లంగి సత్తిబాబు,సంసాని పెద్దరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ, ఆర్‌డిఒ

కార్మికుల తొలగింపును నిలిపివేయాలని డిమాండ్

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రభుత్వ స్కూళ్లలో పనిచేస్తున్న మిడ్డే మీల్స్ కార్మికులను, శానిటేషన్ వర్కర్లను అక్రమంగా తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎంఇఒ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ విత్తనాల రాంబాబు, కో కన్వీనర్ ఇప్పర్తి మోహన్ రావులు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను, నిరుద్యోగులను తొలగించే పని చేస్తున్నారని ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కిందిస్థాయి నాయకులు కార్మికులను తొలగించే కార్యక్రమం ఆపలేదన్నారు. కొప్పుగుంటలో మిడ్డే మీల్స్‌కార్మికురాలను తొలగించాలని చూస్తున్నారని, శానిటేషన్ వర్కర్‌ను తొలగించి కొత్తగా వేరే వారికి ఇస్తున్నారని,ఆ నియమకాలను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దుర్గా మహేశ్వరి, జి.దుర్గ, బి.పార్వతి, గుత్తుల కనకదుర్గ ,మల్లు వెంకట లక్ష్మి, అనంతలక్ష్మి, భవాని మిడ్డే మీల్స్ కార్మికులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నడింపల్లి మృతి తీరనిలోటు

యుటిఎఫ్ నాయకులు, సిపిఎం నాయకులు నడుంపల్లి రామకృష్ణంరాజు మృతి తీరని లోటని సిఐటియు నాయకులు అన్నారు. గేట్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రామకృష్ణంరాజు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో విత్తనాల రాం బాబు, విప్పర్తి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు యుటిఎఫ్ పోరాటం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఉపాధ్యాయ వర్గానికి యుటిఎఫ్ సేవలు అమూల్యమైనవని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అలుపెరగని పోరాటం యుటిఎఫ్ చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకట్రాజు అన్నారు యుటిఎఫ్ మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్ లను ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడుతూ యుటిఎఫ్ అనేక పోరాటాల ద్వారా, ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక, పెన్షనర్లకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్ జ్యోతిబసు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో యుటిఎఫ్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌వివిఎన్ఎస్.ప్రసాద్ మండల శాఖ ముద్రించిన గ్రేడింగ్ రిజిస్టర్లు ఉపాధ్యాయులకు ఉపయోగకరమని అన్నారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ ముదునూరి వెంకట్రాజుకి అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ పథకం సహ కార్యదర్శి కొప్పిశెట్టి శ్రీనివాస్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. రామకష్ణ, సిహెచ్. సుధాకర్ బాబు, సహాధ్యక్షులు ఎం.సురేష్ బాబు, కోశాధికారి కడలి ప్రసాద్, ఆఫీస్ బ్యారర్స్ శ్యామ్, వాసుకీ, ఆర్‌వివి.సత్యనారాయణ, కెవి.సత్యనారాయణ, కారింకి ప్రసాద్, చిప్పాడ సత్యనారాయణ, సాయిరాం, రవి,అద్దేపల్లి సురేష్ ,కొండేపూడి ప్రసాద్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేడింగ్ రిజిస్టర్‌ను ప్రారంభిస్తున్న మండల అధ్యక్షులు

సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎస్‌సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మండల మాలల న్యాయ పోరాట సమితి బుధవారం మామిడికుదురు సెంటర్లో ధర్నా చేశారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు వర్గీకరణపై ఐకమత్యంగా పోరాటం చేస్తామన్నారు. ఎస్‌సి వర్గీకరణ విషయంలో భారత రాజ్యాంగానికి లోబడి పున:సమీక్షించాలని ఉన్నతాధికారుల ద్వారా సుప్రీంకోర్టుకు విన్నవించాలని కోరుతూ తహాశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు . కార్యక్రమంలో బత్తుల జనార్ధన్, కలిగితి పల్లం రాజు, బొంతు మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఆలమూరు' డిగ్రీ కళాశాలను అమలాపురం తరలించాలి

ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం

ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీని అమలాపురం తరలించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరావు (ఐవి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రమైన అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని,గతంలో ఎయిడెడ్ లో ఉన్న ఎస్‌కెబి కళాశాల మూడేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వ విధానాల్లో భాగంగా అన్ ఎయిడెడ్ కళాశాలగా మారిపోయిందని అన్నారు. అన్ ఎయిడెడ్ కాలేజీలో అధిక ఫీజులు పేద విద్యార్థులకు భారంగా ఉన్నాయన్నారు. ఈ కారణంగా అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారన్నారు. ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2014-2024 మధ్య బిఎ, బిఎస్‌సి, బికామ్‌లో అడ్మిషన్లు బాగా పడిపోయాయన్నారు. బిఎ, బిఎస్‌సి(ఎంపిసి), బిఎస్‌సి(సిబిజెడ్), బికామ్ జనరల్ మొత్తం నాలుగు కోర్సులలో 120 సీట్లకు గాను అతి తక్కువగా అడ్మిషన్లు జరిగాయన్నారు. ప్రస్తుతం రెండవ దశ అడ్మిషన్లు ప్రక్రియ నడుస్తోందన్నారు. కళాశాల్లో అడ్మిషన్లు బాగా తగ్గుతున్నాయన్నారు. 2014లో ప్రారంభమైన ఈ కళాశాల గ్రూపులకు తగిన అధ్యాపకులు లేరన్నారు. నేటికీ భాషా అధ్యాపకులు, బోటని, జువాలజీ అధ్యాపకులు లేరన్నారు. కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్, నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేయలేదన్నారు. ఆ ప్రాంతానికి రావులపాలెం, రామచంద్రపురం, మండపేటలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు అందుబాటు లో ఉన్నాయన్నారు. ఈ కారణాల వలన అడ్మిషన్లు తక్కువగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీని అమలాపురం తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. అది సాధ్యం కాకపోతే అమలాపురంలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎంఎల్‌సి ఐవి విజ్ఞప్తి చేశారు.

జగనన్న కాలనీలో 70 లారీల ఇసుక తరలింపు

జగనన్న కాలనీ నుంచి ఇసుక తరలించిన ప్రాంతం

బుధవారం మళ్లీ తీసుకువచ్చి వేసిన నాలుగు లారీల ఇసుక

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణానికి చెందిన వెల్ల సావరం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి నిలువ ఉంచిన ఇసుకను మంగళవారం రాత్రి ప్రొక్లెయినర్ సహాయంతో కొందరు తరలించుకు పోయారు. ఈ విషయాన్ని గ్రామస్తులు చూసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై హౌసింగ్ ఎఇ భాస్కర్ రావు మాట్లాడుతూ సుమారు 2100 టన్నులు ఇసుక రాత్రి అక్రమంగా తరలించకపోయారని తెలిపారు. అయితే ఇసుక తరలించిన విషయం పై కాలనీ వాసులు, ఆగ్రహం వ్యక్తం చేయగా విషయం అందరికీ తెలియడంతో బుధవారం నాలుగు లారీలు ఇసుక తీసుకువచ్చి మళ్లీ అక్కడ వేయడం విశేషం.

నిందితులపై చర్యలు చేపట్టాలి

దీనిపై మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు ఇంత సంతోషం బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టిడిపి అనుచరులు సుమారు 70 లారీలు ఇసుక తరలించకపోయి అమ్ముకున్నారని దీనిపై వెంటనే విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవా లన్నారు. రాష్ట్ర మంత్రి సుభాష్ దీనిపై స్పందించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేదల కోసం సుమారు 26 ఎకరాల్లో ఇల్లు నిర్మాణం జరుగుతుంటే ఎక్కడ ఉన్న ఇసుకను తరలించడం అమ్ముకోవడం ఏంటన్నారు.

ఇసుక తరలించిన నలుగురిపై కేసు

వెల్లసావరం వద్ద జగనన్న కాలనీలో హౌసింగ్ డిపార్ట్మెంట్ నిల్వచేసిన ఇసుకను మంగళవారం రాత్రి 2,100 టన్నులు తరలించుకు పోయిన నలుగురిపై కేసు నమోదు చేసేమని ద్రాక్షారామ ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్ బుధవారం తెలిపారు. హౌసింగ్ ఎఇ భాస్కరరావు ఫిర్యాదు మేరకు ఇసుక తరలించిన వాసంశెట్టి బాల, కాంద్రేగుల సాయిరాం, కట్టా పండు, సాయి మణికంఠ అనే నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సమన్వయంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-రావులపాలెం

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి కర్రి లక్ష్మి వెంకట నాగదేవి అన్నారు. రావులపాలెం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం ఆమె అధ్యక్షతన బుధవారం జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలు సమర్పించారు. అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంగర ఎస్‌ఐగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌ఐగా టి.రవికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ అందే పరదేశి బదిలీపై వెళ్లారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ మండపేట టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బుధవారం దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల క్రితం రెడ్డి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయం ఇటీవల పునర్నిర్మాణంలో భాగంగా రూ.40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 26 నుంచి ఈ నెల 28 వరకు ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరిపించారు. వంక వీర వెంకట సత్యనారాయణ మూర్తి దంపతుల చేతుల మీదుగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. యాత్రికులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి -మామిడికుదురు

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు ఆయన ఆశయాల కనుగుణంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. మొగలికుదురులో రూ.2.25లక్షల వ్యయంతో జనసేన కార్యకర్తలు నిర్మించిన బస్సు షెల్టర్‌ను ఎంఎల్‌ఎ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా గ్రామాల్లో పార్టీ శ్రేణులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, మండల జనసేన అధ్యక్షుడు జాలెం శ్రీనివాస రాజా, మామిడి సూర్య భగవాన్, ఉప సర్పంచ్ గనసాల దీపిక, పెనుమాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పికి అభినందనలు తెలుపుతున్న సర్పంచులు

ఎస్‌పిని కలిసిన సర్పంచులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావును అమలాపురం మండల గ్రామ సర్పంచ్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అలాగే పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, అమలాపురం ఆర్‌డిఒ జి.కేశవర్ధన రెడ్డి, అమలాపురం తహశీల్దార్ కిషోర్ బాబు లను కలిసి అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో సేవ రత్న కరాటం ప్రవీణ్, పెనుమాల ఏడుకొండలు, గంగుమళ్ళ ఏసుబాబు, చెల్లిబోయిన నాని, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె. మనోహర్, విద్యార్థి సంఘ జెఏసి నాయకులు సూరజ్ తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి జైలు శిక్ష

ప్రజాశక్తి - కోటనందూరు

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.10 వేలు చొప్పున తుని మెజిస్ట్రేట్ కోర్టు శిక్ష విధించిందని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. జరిమానాతోపాటు, ఒక్కరోజు కమ్యూనిటీ సర్వీస్ శిక్ష విధించారని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 45 కేసులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 45 కేసులు నమోదయ్యాయని డిఎస్‌పి లతాకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసుల్లో 43 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున కోర్టులు జరిమానా విధించారన్నారు. ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష విధించారని, 32 మందిని సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని తెలిపారు. తొండంగిలో 12, తుని రూరల్‌లో 8, కోటనందూరులో 6, తుని టౌన్‌లో 6, గండేపల్లిలో 3, సామర్లకోటలో 3, రౌతులపూడిలో 1, పెద్దాపురంలో 3 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బహిరంగంగా మద్యం సేవించే వారి పైన కూడా బూజర్స్ కేసులు పెడతామన్నారు.

వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య కొట్లాట

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని ఎస్ఆర్ పేట గ్రామంలో వైసిపి, టిడిపి మధ్య ఉన్న పాత గొడవల నేపథ్యంలో బుధవారం ఇరు గ్రూపుల వారు కొట్లాటకు దిగారని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రి వైసిపికి చెందిన అన్నంరెడ్డి మహేష్, అన్నమరెడ్డి సత్యనారాయణ, ఆర్.అప్పన్న, ఆర్.జోగిరాజు, కచ్చాల లోవరాజు మూకుమ్మడిగా తమపై దాడి చేసి గాయపర్చారని టిడిపికి చెందిన కుసిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, మణికంఠ నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వైసిపికి చెందిన ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుని మిస్సింగ్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి- చాగల్లు

ఒక యువకుని మిస్సింగ్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. చాగల్లు గ్రామానికి చెందిన తీగల వరప్రసాద్‌కు వివాహం కాలేదు. ఒక నిర్మాణ సంస్థలో పని చేస్తున్నాడు. ఈ నెల 26న ఇంట్లో విజయవాడ వెళుతున్నానని చెప్పి వెళ్లి ఇంటికి రాలేదు. ప్రసాద్ తండ్రి నాగరాజారావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

గంజాయి స్వాధీనం : ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - రావులపాలెం

జాతీయ రహదారిపై లారీలో గంజాయిని తరలిస్తుండగా మండలంలోని రావులపాడు సమీపంలో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రాజమహేంద్రవరం వైపు నుంచి తణుకు వైపు వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేశారు. ఆ లారీలో గోనె సంచుల్లో గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన లారీలో గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి 180 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. రాజమహేంద్రవరంలో గంజాయి ఎగుమతి చేసి హర్యానా తరలిస్తున్నట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

త్వరలోనే ఎస్‌సిల గృహ నిర్మాణాలకు రుణాలు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో ఉన్న ఎస్‌సిల గృహ నిర్మాణాలకు త్వరలోనే రూ.5 లక్షల రుణం మంజూరు కానుందని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. గతంలో ఆది ద్రావిడ శాఖ ద్వారా సుమారు రూ.35 వేలతో గృహ నిర్మాణాలు చేపట్టారని, కానీ అవి ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అధిక వర్షాలకు నేలమట్టం అయ్యాయని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయగా సమస్యపై స్పందించిందన్నారు. పాత స్కీమును రద్దుచేసి నూతన స్కీము ద్వారా ఇల్లు నిర్మించడానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి నగదు బహుమతి, సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఆసుపత్రి డిడి టి.రవిశంకర్, కామిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు.

నేడు భీమేశ్వరాలయంలో 26వ వార్షిక వేద సభ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వరాలయంలో గురువారం 26వ వార్షిక వేదశాస్త్ర పండిత సన్మాన సభ నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీలకంఠం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలా త్రిపుర సుందరి వేదశాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు వేదసభ ప్రారంభమవుతున్నట్టు తెలిపారు. ఉమ్మడి గోదావరి, కృష్ణ జిల్లాలకు చెందిన ఘనాపాటీలు, క్రమాపాటీలు పాల్గొంటారన్నారు. అనంతరం ప్రముఖ పారిశ్రామిక వేత్తలు దేవి ఫిషరీస్ ప్రతినిధులు చిట్టిబాబు, రాజారామ్, ఆఫ్రికన్ సిరామిక్స్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి శ్రీకాంత్, కృష్ణమూర్తిలచే పండిత సత్కార కార్యక్రమం ఉంటుందన్నారు.

క్రాఫ్ట్ లైఫ్ సిస్టంపై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు రైతు సేవా కేంద్రంలో క్రాఫ్ట్ లైఫ్ విధానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. బుధవారం ఎడిఎ నల్లి దైవకుమార్ అధ్యక్షతన పెద్దాపురం వ్యవసాయ సబ్ డివిజన్ స్థాయిలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు శిక్షణా ఇచ్చారు.

పసరు రంగు నీటికి మోక్షం లేదా ?

- ప్రజలకు తప్పని తాగునీటి వ్యధ
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - సామర్లకోట

వర్షాకాలంలోనూ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. మున్సిపల్ కుళాయిల ద్వారా పసరు రంగులోనే తాగు నీరు సరఫరా కావడం తరచుగా జరుగుతూనే ఉంది.

జిల్లాలో కాకినాడ కార్పొరేషన్ తరువాత రెండో అతిపెద్ద మున్సిపాలిటీగా సామర్లకోట మున్సిపాలిటీ ఉంది. ఏ మున్సిపాలిటీలో లేనివిధంగా ఇక్కడ ఆధునిక సాంకేతిక ఏర్పాట్లతో ఫిల్టర్ బెడ్ అందుబాటులో ఉంది. నాడు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ హోదాలో పెద్దాపురం ఎంఎల్‌ఎగా సేవలందించిన కీర్తిశేషులు బొడ్డు భాస్కర రామారావు, అప్పటి కాకినాడ ఎంపీ కీర్తిశేషులు తోట గోపాలకృష్ణ చొరవతో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేది. అయితే అప్పుడప్పుడు తాగునీరు సరఫరా విషయంలో చిన్నపాటి సమస్యలు ఎదురవుతూ వచ్చాయి. ఆయితే గత ఏడాది కాలంగా తాగునీరు విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ క్రమంలోనే బుధవారం మున్సిపల్ కుళాయిల్లో ఆకు పసరు నీరు రావడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ నీరు ఎలా

కుళాయిల ద్వారా వచ్చిన ఆకు పసరు నీరు

తాగాలని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇలా కుళాయిల్లో పసరు నీరు వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళితే మరుసటి రోజు ఆలం అధిక మోతాదులో కలిపి చేతులు దులుపు కోవడంతో కుళాయిల్లో తాగునీరు సుద్దనీరు మాదిరిగా వస్తున్నాయని, అలా అని మరలా అధికారులకు ఫిర్యాదు చేస్తే క్లోరిన్ అధికంగా కలిపి తాగునీరు అందించడం జరుగుతుందని ప్రజలు చెబుతున్నారు. వేసవిలో హడావిడిగా ఫిల్టర్ బెడ్‌ను లక్షలాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టిన పరిస్థితులు మార్పు కానరావడం లేదు. ఈ కారణాల వలన ప్రజలు డయేరియా, టైఫాయిడ్ జ్వరాల భారిన పడి ఊపిరి తిత్తుల సమస్యలతో ఆసుపత్రి పాలవుతున్నారని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ ఆరోపిస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడి సమయంలో అధికారులు ఏవో చెబుతూ వచ్చారని, ప్రస్తుతం గోదావరి జలాలు సమృద్ధిగా ఉండి ఫిల్టర్ బెడ్ చెరువులో నిండుగా జలాలున్నా కుళాయిల్లో ఎందుకు ఆకు పసరు నీరు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీరు శుద్ధికి సంబంధించి ఏమాత్రం అవగాహన లేని సిబ్బందిని ఏర్పాటు చేశారా? లేదంటే పట్టణ ప్రజలకు ఆకుపసరు నీరు ఇవ్వాలానే అధికారులు నిర్ణయించు కున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. కుళాయిల్లో బురదనీరు వస్తుందని ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. ఆరోగ్య కరమైన తాగునీరు ప్రజలకు అందించకపోతే ఫిల్టర్ బెడ్ యూనిట్‌కు తాళాలు వేసి ప్రతి సెంటర్‌కు ఒక ప్రయివేట్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలనే డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే కొందరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రయివేట్ వాటర్ ప్లాంట్ యజమానులతో కుమ్మక్కయ్యి వారిని ప్రోత్సాహిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తారో లేదంటే ప్రయివేట్ వాటర్ ప్లాంతులను ప్రోత్సహిస్తారో తేల్చి చెప్పాలని ప్రజలు నిలదీస్తున్నారు. మున్సిపల్ కౌన్సిల్ అధికారులు బాధ్యత వహించి పట్టణ ప్రజలకు ప్రధాన అవసరమైన ఆరోగ్యకరమైన తాగునీటిని సరఫరా చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల పిఎంపీల ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని కాకినాడ మెడికవర్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు పృథ్వీరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎంతో ఇబ్బంది పడుతున్న ప్రమాదకర వ్యాధులలో ఒకటైన క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించుటకు పిఎంపి సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభమన్నారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతి ఒక్కరు

ర్యాలీ నిర్వహిస్తున్న పిఎంపిలు

చేయించుకోవాలని, చెడు వ్యసనాలు దూరంగా ఉండాలని, ధూమపానం, మద్యపానం తీసుకోకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జగతా బాబ్జి, కోశాధికారి రమణ, గౌరవ అధ్యక్షులు టిఎన్ మూర్తి పాల్గొన్నారు.

అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యుత్ పోరాట అమరవీరులకు సిపిఎం నాయకులు నివాళులర్పించారు. బుధవారం స్థానిక యాసలపు సూర్యరావు భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ అమరవీరుల సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకించిన టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవకముందే విద్యుత్ భారాలు పెంచేందుకు సిద్ధపడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.కృష్ణ, డి.సత్యనారాయణ, వీర్రాజు, అరుణ, కె.నరసింహమూర్తి, గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతికుమార్, చల్లా విశ్వనాథం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులు బుధవారం కమిషనర్ భావనకు వినతి పత్రం సమర్పించారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు, అధ్యక్షుడు కె.సత్తిరాజు మాట్లాడుతూ ఏళ్ళతరబడి సేవలు అందిస్తున్న నగర పాలక సంస్థ నాలుగవ తరగతి ఉద్యోగులకు గుమాస్తాలుగా, బిల్ కలెక్టర్లుగా పదోన్నతులు అమలు కావడం లేదన్నారు. ఒకే క్యాడర్‌లో మార్పులకు అవకాశం కల్పించాలన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులు ఏదైనా వినతిపత్రాన్ని ఇచ్చినప్పుడు ఎండార్స్‌మెంట్ ఇప్పించాలన్నారు. ఆదివారం, సెలవు దినాల్లో పని చేసినవారికి మరొకరోజు ఆప్షనల్ సెలవు ఇప్పించాలని కోరారు. దీనిపై కమిషనర్ భావన స్పందిస్తూ పదోన్నతులు, ఖాళీల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం.సత్తిరాజు, పి. భవాని, ఎంవి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, జి.దుర్గారావు, ఐవి.దుర్గారావు, కమలహాసన్, ఎస్.శివ, సుమంగళి పాల్గొన్నారు.

హైస్కూల్‌ను సందర్శించిన ఎంఇఒ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు హైస్కూల్‌ను ఎంఇఒ కెహెచ్.నాయక్ సందర్శించారు. మంగళవారం విద్యార్థులకు అందించిన భోజనంలో కుళ్లిన కోడిగుడ్లను పెట్టడంతో విద్యార్థుల తల్లీదండ్రులు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే బుధవారం ఎంఇఒ హైస్కూల్‌ను సందర్శించారు. హైస్కూల్‌లో ఉన్న కోడి గుడ్లను ఆయన పరిశీలించారు. ఎంఇఒ సమక్షంలో 20 గుడ్లను ఉడికించగా 4 గుడ్లలో నల్లని మచ్చలు రావడాన్ని గమనించారు. దీంతో ఆయన గుడ్డు సరఫరా చేసే ఏజెన్సీతో ఆయన మాట్లాడారు. తక్షణమే ఉన్న గుడ్లను తరలించి, కొత్త స్టాక్‌ను తీసుకురావాలని ఆదేశించారు. దీంతో ఏజెన్సీ నిర్వాహకులు 900 గుడ్లను తీసుకెళ్లి వాటి స్థానంలో 1200 గుడ్లను తీసుకొచ్చారని ఎంఇఒ తెలిపారు.

ఆదిత్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ వేడుకలో ఆదిత్య డిగ్రీ మరియు పీజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మట్లాడుతూ వాడుక భాషలోనే పుస్తకాలు ఉండాలని, వ్యవహారిక భాష కోసం ఉద్యమం చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామ మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాహితీ స్రవంతి అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు మాట్లాడారు. తెలుగు భాషా వారోత్సవాలలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు శాఖ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ ఎన్.మూర్తి, తెలుగు శాఖధిపతి టి.తేజేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గండేపల్లి

నియోజకవర్గంలోని 18 ఏళ్లు నిండిన ఆడపిల్ల వివాహానికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందిస్తామని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని నీలాద్రిరావుపేట శివారున ఉన్న పరిణయ ఫంక్షన్ హాల్లో జగ్గంపేట నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఆడపిల్ల పెళ్ళికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయిన్లు, ఇతర అభివద్ధి కార్యక్రమాలకు రూ.300 కోట్లు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

స్నేహ బంధం... ఎంత మధురం

ప్రజాశక్తి - తాళ్లరేవు

'స్నేహ బంధం..ఎంత మధు రం. కరిగిపోదు, తరిగిపోదు జీవితాంతం' అని ఒక మహాకవి చెప్పినట్లు తోటి స్నేహితుడు కష్టాల్లో ఉన్నప్పుడు మేమున్నామంటూ ఆదుకునే బంధమే స్నేహబంధం. ఆ స్నేహబంధాన్ని మరొక్క సారి చాటుకున్నారు తోటి మిత్రులు. వివరాల్లోకి వెళితే...వారంతా తాళ్లరేవు లోని నామన వెంకాయమ్మ జడ్‌పి హైస్కూల్‌లో 1983-84 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు. తమ స్నేహితుడు తణుకు రాంబాబు పేదరికంలో ఉంటూ ఒక చిన్న ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాంబాబు కుమార్తె వివాహం నిశ్చయమైందని తోటి స్నేహితులు తెలుసుకున్నారు. వెంటనే తమ వంతు సహాయంగా రాంబాబు కుటుంబానికి రూ.40 వేలు అందించి స్నేహితులందరూ అండగా నిలిచారు. బుధవారం జరిగిన రాంబాబు కుమార్తె వివాహ వేదికపై మిత్రులు రాంబాబుకు నగదు అందించి కష్టసుఖాలలో మేమున్నామంటూ నిరూపించారు. గతంలో రాంబాబు ఇల్లు నిర్మించుకునే సమయంలో కొంత నగదును స్నేహితులు సహాయం చేశారు. తోటి మిత్రునికి స్నేహ హస్తం అందించిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు.

ప్రజలకు మెరుగైన పాలనే లక్ష్యం

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యం కావాలని, అందుకు ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించాలని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ సూచించారు. బుధవారం ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్ శాఖలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఆయా సమస్యలపై ఎంఎల్ఎ సత్యప్రభ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, మరోసారి రోగుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నా లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అధికారులంతా అందుకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.25 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆ నిధులతో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధికి కేటాయించనున్నట్లు చెప్పారు. తొలుతగా మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపిపి గంటిమల రాజలక్ష్మితో కలిసి ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, ఎంపిడిఒ ప్రేమ్‌సాగర్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి గౌతమ్‌కుమార్, డిటీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ ఎపిఎం సరస్వతి, పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు, వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం గ్రూప్ మాతృత్వం కార్యక్రమంలో స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో 150 మంది గర్భిణులు, 80 మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. బుధవారం స్థానిక గౌరీ కోనేరు కాలనీకి చెందిన ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ పసుపులేటి సాయిబాబా పుట్టినరోజు సందర్భంగా ఆయన

అన్నదానంలో పాల్గొన్న గర్భిణులు, వృద్ధులు

కుమారుడు ఫణీంద్ర సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాజుపాలెం అంగన్ వాడీ కేంద్రం వద్ద జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలకు బుధవారం ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు ఎడ్యుకేటర్ గుర్రాల అమల అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అంగన్ వాడీ సాధికార, డ్వాక్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండి కమల మాట్లాడుతూ హెచ్ఐవికి అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు వివరించారు. కార్యక్రమంలో ఔట్రీచ్ వర్కర్ శాంతి, 30 సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత కొబ్బరి రైతుల సదస్సు

ప్రజాశక్తి-అమలాపురం

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక కిమ్స్ ఆస్పత్రిలో బుధవారం అఖిల భారత కొబ్బరి రైతుల సదస్సు నిర్వహించారు. కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొబ్బరికాయలకు గిట్టుబాటు ధర కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళాలని సదస్సు తీర్మానం చేసింది. వివిధ రాష్ట్రాల కొబ్బరి రైతు ప్రతినిధులు ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు హాజరు అయ్యారు.

గురుకుల పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

స్థానిక ఠానేల్లంక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాభవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా పవర్ లిఫ్టింగ్ టీమ్ ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

వచ్చేనెల సెప్టెంబర్ 14,15 తేదీల్లో అమలాపురంలో జరగబోయే ఎపి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనబోయే అంబేద్కర్ కోనసీమ జిల్లా పవర్ లిఫ్టింగ్ టీమ్‌ను బుధవారం ఎంపిక చేశారు. హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌లో సెలక్షన్స్ కమిటీ ఛైర్మన్, పలువురు మెంబర్స్‌గా వ్యవహరించి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ (మెన్ అండ్ ఉమెన్) విభాగాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 70 మంది క్రీడాకారులలో మెరిట్ చూపించిన 30 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

వసతి గృహాలు అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని 27,28, 29 తేదీలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘాలు చేసే ఈ పోరాటాల్లో మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వైద్యం వికటించడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అమలాపురం

పట్టణంలోనీ శ్రీహరి హాస్పిటల్స్ లో వైద్యం వికటించి బుధవారం ఒక వ్యక్తి మృతి చెందారు.మామిడికుదురు మండలం పెదపట్నం లంక గ్రామానికి చెందిన బి.కనకరాజు (53) అనారోగ్యంతో శ్రీహరి హాస్పిటల్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే కనకరాజు మృతి చెందాడని కుటుంబ సభ్యులు బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. కనకరాజు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No.11/2021

Between
పాలచర్ల శ్రీనివాస్ **పిటిషనర్**
మరియు
కంటిపూడి సురేష్ కుమార్ మరియు ఇతరులు **రెస్పాండెంట్స్**

R5 రెడ్డి సాయి పద్మ W/o.జీవన్ ప్రసాద్, 40 సం॥లు, హిందూ, గృహిణి C/o సరస్వతి ఆలయం, మెయిన్ రోడ్, రామచంద్రపురం టౌన్ మరియు మండలం, రామచంద్రపురం J.C.J.C.

R6 **గుణ్ణం వీర వెంకట సత్యనారాయణ** S/o తెలీదు, 59 సం॥లు, హిందూ, వ్యవసాయం C/o సరస్వతి ఆలయం, మెయిన్ రోడ్, రామచంద్రపురం టౌన్ మరియు మండలం, రామచంద్రపురం J.C.J.C.

పై నెంబరు పిటిషన్ నందు R5 మరియు R6 రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం **ది. 06-09-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥ లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కముజు సూర్యనారాయణ
పిటిషనర్ తరపు అడ్వకేట్
సెల్ : 9849379828
రామచంద్రపురం
28-8-2024

పెద్దాపురం పురపాలక సంఘం

ఇంజినీరింగ్ విభాగం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఒ.సి. నెం. 390/2024-E1 *తేది: 28-08-2024*

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘం 2020-21 నిధులతో 1 పని, సాధారణ నిధులతో 1 పనిని మొత్తం రూ. 9,99,500/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్) : ది. 27-08-2024 తేదీ సాయంత్రం 8.00 గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది : ది. 31-08-2024 తేదీ ఉదయం 10.30 గం॥ల వరకు
ఇతర వివరములు: www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

సం/- **కమిషనరు**
పెద్దాపురం పురపాలక సంఘం

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు అయిన జీరి విజయలక్ష్మి, భర్త: (లేటు) జీరి రాంబాబు, డో.నెం. 86-23-6, పార్క్ వీధి, వి.ఎల్.పురం, రాజమండ్రి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు భర్త గారైన (లేటు) జీరి రాంబాబు పేరున గల ఒరిజినల్ **దస్తావేజులు నెం. 8793/1992, Dt. 5-10-1992, SRO, రాజమండ్రి** నెంబర్లు గల దస్తావేజులు **ది. 25-08-2024వ తేదీన** నా క్లయింటు బ్యాగులో పెట్టుకొని ఎ.వి.అప్పారావు రోడ్డు వైపు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిననూ కనిపించలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల నా క్లయింటుకు గాని, నాకు గాని తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

తీడ ఆంజనేయులు, అడ్వకేట్
రాజమండ్రి, సెల్: 9849996634

ప్రకటన



కీ॥శే॥లు పినపోతు ఎల్లరాజు గారు
S/o. జగన్నాథం
కీ॥శే॥లు శ్రీమతి పినపోతు మహాలక్ష్మి గారు
W/o. ఎల్లరాజు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నం గ్రామ కాపురస్తులు పినపోతు సత్యనారాయణ, S/o. ఎల్లరాజు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

మా తండ్రి గారు **కీ॥శే॥లు పినపోతు ఎల్లరాజు,** S/o. **జగన్నాథం** గారు ది. 08-12-1989వ తేదీన మరియు మా అమ్మ గారు **శ్రీమతి పినపోతు మహాలక్ష్మి,** W/o. **ఎల్లరాజు** గారు ది. 18-01-1993వ తేదీన కొమరగిరిపట్నం గ్రామం నందు గల సొంత ఇంటి వద్ద మరణించారు. వీరి ఇరువురి మరణం గ్రామపంచాయతీలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: పినపోతు సత్యనారాయణ
S/o. ఎల్లరాజు, ఇంటి నెంబర్: 2-40, కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, సెల్: 9701621803

30న జిల్లాస్థాయి వనమహోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 30న జిల్లా స్థాయి వన మహోత్సవం కార్యక్రమాన్ని జెఎన్‌టి యుకెలో నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ అధికారి ఎస్.భరణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థుల భాగస్వామ్యంతో జెఎన్‌టియుకెలో 3 వేల మొక్కలను నాటుతామన్నారు. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్‌పి, ఇతర అధి కారులు పాల్గొంటారని తెలిపారు. అలాగే రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్ 1750 మొక్కలతోపాటు తుని మండలంలోని ఆరు గ్రామాల్లో మొక్కలు నాటుతామన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 710/2023

Between:
Somana Venkata Lakshmi and another ..... Plaintiffs
And
Somana Surya Rao and others .....Defendants

D3. Penkey Posamma, D/o Somana Surya Rao, Hindu, aged 53 years, R/o Madapatnam Village, Kakinada District.
D4. Medisetti Venkata Lakshmi, D/o Somana Surya Rao, Hindu, aged 50 years, R/o D No. 1-163, Ganesh Colony, Kapavaram Village, Korukonda Mandal, East Godavari District.
D6. Kalla Krishna Veni, W/o Kalla srinu, Hindu, aged 46 years, R/o D.No. 1-163, Ganesh Colony, Kapavaram Village, Korukonda Mandal, East Godavari District.
3,4,6,Deffendents

పై నంబరు దావాలో 3,4,6, ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా **ది. 05-09-2024** సం॥రం తేదీ ఉదయం **10-30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
సిహెచ్‌వి రామరావుచౌదిరి
రాజమండ్రి. అడ్వకేటు, రాజమండ్రి
25-08-2024 7981074919

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్):కొవ్వూరు

I.A.No. 1539 / 2016
I.A.No. 203 / 1997
O.S. 2 / 1984

బిట్వీన్:
1. కొయ్య నగరత్నం (డైడ్) & 3 ఇతరులు
...పిటీషనర్లు / వాదులు
మరియు
1. కోయ్య చలపతిరావు (డైడ్) & 21 ఇతరులు రెస్పాండెంట్లు / ప్రతివాదులు
టు
20 టు 22 రెస్పాండెంట్లు
20. శ్రీమతి కోయ్య వేదవతి, భర్త లేటు లక్ష్మీ వెంకట రమణారావు.
21. కోయ్య త్రినాథబాబు, తండ్రి లేటు లక్ష్మీ వెంకట రమణారావు,
22. బొబ్బా మాళవిక, భర్త శ్రీధర్ నివాసం వేళ్ళచింతలగూడెం, గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 20 టు 22 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపించుచున్ననూ మీరు వాటిని తీసుకోనకుండా బుద్ధిపూర్వకముగా నిలువరించుచున్నందున, శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా నోటీసులు అమలుపర్చవలసినదిగా సూచించినందున మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. కావునా, మీరు వాయిదా తేదీ **03-09-2024**వ తేదీన ఉదయం గం. **10.30** ని॥లు లగాయితు పై కోర్టు వారి సమక్షములో స్వయముగా గాని మీ ప్లీడరు గారి ద్వారా హాజరు కావలసినదిగానూ, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమగునని తెలియజేయడమైనది.

శ్రీ దొండపాటి రంగారావు,
డి.డి.వి.కృష్ణారావు
కొవ్వూరు, అడ్వకేట్స్
28-08-2024. కొవ్వూరు,తూ.గో.జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)కొవ్వూరు వారి కోర్టులో

E.P.No. 18 / 2018
O.S. 206 / 2016

శ్రీ కొమ్మరాజు గంగరాజు, తండ్రి లేటు సత్యం, వయస్సు 66 సం॥లు, వ్యవసాయం, R/o.మలకపల్లి, KJCJC
...DHr (వాది)
మరియు
1. శ్రీమతి దొడ్డా రమాదేవి, w/o, లేటు శ్రీనివాసరావు, వయస్సు 43 సం.లు., Female, House Wife R/o.మలకపల్లి, KJCJC
2. దొడ్డా ఫణీంద్ర కళ్యాణ్, S/o., లేటు శ్రీనివాసరావు వయస్సు 22 సం.లు., Male.మలకపల్లి, KJCJC
3. దొడ్డా చందుభార్గవి, D/o లేటు శ్రీనివాసరావు వయస్సు 21 సం.రం., Student, Female R/o మలకపల్లి.
...JDr's (ప్రతివాదులు)

పై నెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్. తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలు స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో ది. **20.09.2024** వ తేదీన ఉదయం గం॥ **10.30** ని॥లు లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాటనందు పాల్గొని పాడుకొనవచ్చును. వేలం షరతులు కోర్టు సజారత్ ఆఫీసునందు గాని లేక డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది గారిని సంప్రదించి తీసుకొనగలరు.

SECHEDULE FILED BY THE PLAINTIFF

West Godavari District, Sub Regestry Vegeswarapuram, Tallapudi Mandal In the Village of Malakapalli, assessment No. 331 a terraced house in an extent of 200 Sq Yards.
East : Site of Chalapati Bharathi
South: House of Iynala Muneswara Rao
West : Road
North : Road
Dhr Value @ Rs. 4,00,000/-
Amin Value Rs. 22,80,000/-
Sub Registrar ValueRs,2,01,200/-

N.V.SUBBA RAO
ADVOCATE, KOVVURU,
9440330449.